
## కొత్త జిల్లాలను రద్దు చేస్తే మునుపటి కష్టాలే

తాండూరు, మే 9: స్వరాష్ట్రం ఏర్పడ్డాక చేసిన కొత్త జిల్లాలను రద్దు చేస్తే ప్రజలకు మునుపటి కష్టాలు మళ్లీ వస్తాయని తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అన్నారు. గురువారం తాండూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నూతన జిల్లాలను రద్దు చేసే ఆలోచన చేయడం పద్ధతి కాదన్నారు. కొత్త జిల్లాలను రద్దు చేస్తే రాష్ట్ర అభివృద్ధిపై కూడ తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. ఉద్యోగులు, నిరుద్యోగులతో పాటు సామాన్య ప్రజలకు చాలా ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొన్నారు. పాలనా సౌలభ్యం కోసం చక్కటి విజన్‌తో కేసీఆర్ ఏర్పాటు చేసిన నూతన జిల్లాల విభజననే బాగుందన్నారు. ప్రతి జిల్లాలోనూ అన్నీ ప్రభుత్వ కార్యాలయాలు ఒకే వద్ద ఉండేల సమీకృత కలెక్టరేట్లను నిర్మించి వాటిల్లో ఉద్యోగులు, ప్రజలకు సకల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. కాంగ్రెస్ మూర్ఖపు ఆలోచనను మానుకోవాలని హెచ్చరించారు. ఎన్నో ఉద్యమాల ఫలితంగా వికారాబాద్ ప్రత్యేక జిల్లాను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి తుక్లక్ లెక్కలు చేస్తే సహించేది లేదన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు. కొత్త జిల్లాలను రద్దు చేయకుండా మనం గట్టిగా పోరాడాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను బాధ్యతతో గెలిపించు కోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు నయీం, నర్సింహులు, శ్రీనివాస్‌చారి, సలీం, విజయ్‌కుమార్ తదితరులున్నారు.

# బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

■ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ■ తాండూరు వాడల్లో బీఆర్‌ఎస్‌కు బ్రహ్మరథం




ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న తాండూరు మాజీ ఎమ్మెల్యేరోహిత్‌రెడ్డి , హాజరైన ప్రజలు

తాండూరు, మే 9: తెలంగాణ రాష్ట్రంతో పాటు తాండూరులో అభివృద్ధి కొనసాగాలంటే ప్రజలందరూ కారుకే ఓటేయాలని తాండూరు మాజీ ఎమ్మెల్యే పి.రోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం తాండూరు మున్సిపల్ పరిధిలోని సాయిపూర్‌తో పాటు పలు వార్డుల్లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా కాలనీల్లో నిర్వహించిన సమావేశాల్లో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ తొమ్మిదిన్నర ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో తాండూరు పట్టణ అభివృద్ధి పనులకు రూ.1191.86 కోట్లు, తాండూరు మండలంలో రూ.236.14 కోట్లు, యాలాల మండలంలో 97.77 కోట్లు, బషీరాబాద్ మండలంలో రూ. 68.18 కోట్లు, పెద్దేముల్ మండలంలోరూ.78.54 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ప్రాణాలు లెక్కచేయకుండా కొట్లాడి తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పరిపాలనలో దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి జరిగిందన్నారు. కేసీఆర్‌తోనే భారతదేశం అభివృద్ధి, పేదల సంక్షేమం సాధ్యమన్నారు. మహిళల కష్టాలు తీర్చడం కోసం మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగు నీరు, అర్హులైన పేదలకు ఆసరా పింఛన్లు ఇచ్చినట్లు గుర్తు చేశారు. పేదలకు ఉచిత వైద్యం అందించేందుకు కార్పొరేట్ స్థాయిలో వైద్యసేవలు, విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించుటకు గురుకులాలు, మాడల్ స్కూల్‌తో పాటు ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ముఖ్యంగా రైతులకు పంటసాగుకు రైతు బంధు, ప్రమాదవ శాత్తు రైతు మృతి చెందితే రైతు బీమా అందించినట్లు తెలిపారు. ప్రజలకు మాయమాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అన్ని పథకాలు తీసీ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అందుకు పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుంటే మళ్లీ అభివృద్ధి , సంక్షేమ పథకాలను తెచ్చుకోవచ్చాన్నారు. కులమతాలతో రాజకీయం చేసే బీజేపీని అసలు నమ్మరాదని సూచించారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో 'కారు' గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దీప, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలి



యెల్లకొండ గ్రామంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

నవాబుపేట, మే 9: కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కోరారు. గురువారం మండల పరిధిలోని యెల్లంకొండలో ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కరపత్రాలను పంపిణీ చేస్తూ బీసీ బిడ్డ కాసానిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. యెల్లంకొండలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను చూసి ఓటు వేయాలని తెలిపారు. అబద్ధపు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులను నమ్మవద్దని సూచించారు. ఓట్ల కోసం వస్తే నిలదీయాలన్నారు. రంజిత్‌రెడ్డి ఆస్తులను కాపాడుకోవడానికే కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్నారని తెలిపారు.

## భారీ మెజార్టీ తథ్యం



పరిగిలో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

పరిగి, మే 9 : చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. గురువారం పరిగి మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ గా కాసానిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, కౌన్సిలర్ వారాల రవీంద్ర, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి. సమావేశానికి హాజరైన జనం..

## కాంగ్రెస్ వచ్చింది.. కష్టాలు తెచ్చింది..

కొడంగల్, మే 9 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తెలంగాణ ప్రజలకు కష్టాలు మొదలయ్యాయని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి తెలిపారు. గురువారం నియోజకవర్గంలోని దౌల్తాబాద్, బాలంపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పదేండ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథం లో నడిపించి, దేశంలోనే తెలంగాణను నంబర్ వన్ స్థానంలో నిలబెట్టారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లోనే తెలంగాణను ఆగమాగం చేసిందన్నారు. కరెంటు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలను అమలు చేసి వారందరూ సంతోషంగా జీవించేలా కేసీఆర్ కృషి చేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కూడా అమలు చేయలేకపోతున్నదని విమర్శించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు పండించిన పంటలను అమ్ముకోవడానికి రైస్ మిల్లుల ఎదుట పడిగాపులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని నరేందర్‌రెడ్డి తెలిపారు. కేసీఆర్ పాలనలో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడలేదని తెలిపారు. పార్లమెంటులో తెలంగాణ పక్షాన పోరాటం చేసేందుకు కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం నుంచి 50వేల మెజారిటీ వస్తుందని రేవంత్‌రెడ్డి పగటి కలలు కంటున్నారని, 50వేల మెజారిటీ రాకపోతే రాజీనామాకు సిద్ధమా అని సవాల్ విసిరారు. కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి, జడ్పీటీసీ కోట్ల మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ మెటీరియల్ పంపిణీకి సర్వం సిద్ధం



సెక్టోరియల్ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీవో శ్రీనివాస్

కొడంగల్, మే 9 : పోలింగ్ ప్రక్రియలో భాగంగా ఎన్నికల నిర్వహణ సిబ్బందికి ఈవీఎం, వీవీ ప్యాట్‌లతో పాటు ఇతర మెటీరియల్ పంపిణీకి అంతా సిద్ధం చేసినట్లు అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, డీఆర్‌డీవో శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్‌ల పంపిణీ ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరుగుతున్న పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు, ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కొడంగల్ అసెంబ్లీ పరిధిలో గతంలో 275 పోలింగ్ కేంద్రాలు ఉండగా, అదనంగా ఏడు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో సీసీ, వెబ్ కాస్టింగ్ తదితర వాటిని పరిశీలించామని అదనపు కలెక్టర్ తెలిపారు. అలాగే పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేలా సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ తరగతులను నిర్వహించి అవగాహన కల్పించామని తెలిపారు. ఎన్నికల సెక్టోరియల్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో డీఆర్‌డీవో పాల్గొని సిబ్బందికి పోలింగ్ ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలింగ్ కేంద్రంలోని ఏర్పాట్లు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తసీల్దార్ విజయ్‌కుమార్, ఎంఈవో రాంరెడ్డి, సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్ఐ భరత్‌రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలి



చిల్‌ముల్‌మైలారంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బొంరాస్‌పేట, మే 9 : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పీఏసీఎస్ మాజీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, రైతుబంధు మాజీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా గురువారం వారు దుద్యాల మండలంలోని చిల్‌ముల్ మైలారంలో ప్రచారం నిర్వహిం చారు. ఉపాధిహామీ కూలీలను కలిసి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో ఎలా మోసం చేసిందో వివరించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో తెలంగాణకు ఒరిగేదేమీ లేదని, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేది బీఆర్ఎస్ పార్టీయే నని వారు అన్నారు. ప్రజలకు మంచి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీకాంత్‌రెడ్డి, మధుయాదవ్ పాల్గొన్నారు.



దోమ మండలంలోని దాదాపూర్‌లో

దోమ, మే 9 :బడుగు బలహీన వర్గాల నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని సర్పంచ్‌ల సంఘం మండల మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి అన్నారు. గురువారం దోమ గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలను మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య ముదిరాజ్‌తో కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. దాదాపూర్, కిష్టాపూర్, పోతిరెడ్డిపల్లి, కొండాయపల్లి, మోత్కూర్, బొంపల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఇంటింటి ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు డప్పు రమేశ్, మైనొద్దీన్, శ్రీనివాస్, రాములు, ప్రకాశ్‌రెడ్డి, వెంకటయ్య పాల్గొన్నారు.

**పెద్దేముల్:** మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముమ్మరంగా చేవేళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్ధతుగా గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు నర్సింహులు గౌడ్, మామిళ్ల వెంకట్, పిల్లి వెంకట్, శ్రీనివాస్, కందనెల్లిలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాతృమూర్తి వికారాబాద్ జడ్పీటీసీ ప్రమోదిని, శకుంతల, స్వరాజ్, బలరాం, దారునివాగు తండాలో పుర్యానాయక్, మేఘనాథ్, కందనెల్లి తండాలో సాగర్, గాజీపూర్‌లో మాజీ సర్పంచ్ తలారి వీరప్ప, లాలు యాదవ్, పెద్దేముల్ తండాలో లక్ష్మణ్‌లు ఉపాధి కూలీలను కలుస్తూ.. ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దొంగ హామీలతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలన్నారు. జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేవేళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.



వికారాబాద్ నియోజకవర్గం ధారూరు మండల కేంద్రంలో..

## ఊరూరా 'కారు' జోష్!

**ధారూరు:** బీఆర్ఎస్ పార్టీ చేవేళ్ల పార్లమెంటు అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ ధారూరు మండల నాయకులు కోరారు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా గురువారం మండల పరిధిలోని నాగసముందర్, ధారూరు, ధారూరుస్టేషన్, మోమిన్‌కలాన్, అంపల్లి, మోమిన్‌ఖుర్దు, రాజాపూర్, నాగారం, అంతారం, దోర్నాల్, హరిదాస్‌పల్లి తదితర గ్రామాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఒక్క హామీని కూడా నేరవేర్చలేదన్నారు. గతంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తున్నదని తెలిపారు. కాసాని గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయలన్నారు. తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డిపై నమ్మకం పోయిందని



యాలాల మండలం బెన్నూరు గ్రామంలో..

తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు కావలి అంజయ్య, రాజుగుప్త, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, సంతోశ్‌కుమార్, వెంకటయ్య, రాములు, రవీందర్ రెడ్డి, చంద్రమౌళి, అంజయ్య, గోవింద్ రాజ్‌గౌడ్, లక్ష్మన్, సుధాకర్ గౌడ్, చెన్నయ్య గౌడ్, గోపాల్ నాయక్, దేవేందర్, మునీరోద్దీన్, శ్రీశైలం, మాణిక్యం, రాములు, నారాయణ, అనంతయ్య, వీరేశం, వెంకటయ్య, సర్వేశం తదితరులు ఉన్నారు.

**కులకచర్ల:** కులకచర్ల మండల పరిధిలోని కామునిపల్లిలో మాజీ సర్పంచ్ పాల మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు సున్నల తిరుపతయ్య ఆధ్వర్యంలో.. ముజాహిద్‌పూర్ పటేల్‌చెఉవుతండాలో గ్రామ సర్పంచ్ శాంతి తులసీరాం, మిరలాపూర్ గ్రామ పంచాయతీ గ్రామ మాజీ సర్పంచ్ భర్త, బీఆర్ఎస్ నాయకులు మల్లేశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పీరంపల్లి గ్రామంలో ఉపాధిహామీ కూలీలతొ ప్రచారం నిర్వహించారు. చౌడాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ చౌడాపూర్ మండల అధ్యక్షుడు సత్తినేని సుధాకర్‌రెడ్డి, లింగంపల్లిలో తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ మందిపల్ వెంకట్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.



పెద్దేముల్ : కందనెల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకురాలు వికారాబాద్ జడ్పీటీసీ ప్రమోదిని, శకుంతల

**నవాబుపేట:** మండల పరిధిలోని మైతాబ్‌ఖాన్ గూడ, లింగంపల్లి గ్రామాల్లో పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిస్తుందని పార్టీ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని కొందరు సోషల్ మీడియాలో ప్రచారం చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. కొంత మంది తమ స్వలాభం కోసం దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. నాయకులు వేరే పార్టీలో చేరినంత మాత్రాన, ఓటర్లు ఎవరూ వారి వెంట వెళ్లలేదని గుర్తుచేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రాంరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు విజయ్‌కుమార్, మాణిక్‌రెడ్డి, చారి, పార్వతీ పరమేశ్వరుల దేవస్థానం చైర్మన్ పట్లోళ్ల భరత్‌రెడ్డి, మాజీ సర్పంచులు మాణిక్ రెడ్డి, శ్రీలతాసుధాకర్‌రెడ్డి, న్యాలం లక్ష్మీప్రకాశం, యెల్లకొండ ఉప సర్పంచ్, ఖదీర్, యెస్‌దాస్, శాంతి కుమార్, చాకలి లింగం, మధుముదిరాజ్ ఉన్నారు.

**యాలాల :** మరణించిన రైతులకు రైతుబీమా ఇవ్వని కాంగ్రెస్ రైతు పక్షపాతి అని చెప్పుకోవడం సిగ్గు చేటని మాజీ సర్పంచ్ పటేల్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని బెన్నూరులో మాజీ ఎంపీటీసీ లక్ష్మప్ప, మండల ప్రచార కమిటీ కార్యదర్శి శరణ్ భూపాల్‌లతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... వారెంటీలు లేని ఆరు గ్యారెంటీలతో ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి కాంగ్రెస్ వచ్చిందన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే కష్టాలను కొని తెచ్చుకున్నట్లేనన్నారు.



కులకచర్ల మండలం కామునిపల్లిలో..

## కాసానికి మద్దతుగా యంగ్ లీడర్స్..



మర్పల్లిలో కాసానికి మద్దతు తెలుపుతున్న యంగ్ లీడర్స్

మర్పల్లి, మే 9 : బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా యంగ్ లీడర్స్ పని చేస్తున్నదని యంగ్ లీడర్స్ జిల్లా కో ఆర్డినేటర్లు నిఖిల్, కిషోర్ అన్నారు. గురువారం మర్పల్లిలో మండల పరిధిలోని పలు గ్రామాల యంగ్ లీడర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధితో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలను ఇచ్చి ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. కరెంటు కష్టాలతో పాటు మంచి నీటి సమస్యలు ఎక్కువయ్యాయని పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి కాసానిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ రమేశ్ మిత్ర, అశోక్ రెడ్డి, మాణిక్యం, నర్సింహులు, శ్రీనివాస్, దీపక్, విజయ్ కుమార్, నగేశ్, ప్రభాకర్, అశోక్, నరేశ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

కులకచర్ల, మే 9 : కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా ఉండే విధంగా చూడాలని సెర్ప్-డీఆర్డీఏ డీపీఎం రామ్మూర్తి అన్నారు. గురువారం మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు పడుతున్నందున రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంటవెంటనే రైస్ మిల్‌లకు పంపించాలన్నారు. ధాన్యాన్ని సేకరించిన వెంటనే రైతులకు సంబంధించిన ఓపీఎంఎస్‌ను వెంటనే చేయాలని అన్నారు. దీనివలన రైతులకు డబ్బులు వెంటనే వారి ఖాతా ల్లో పడతాయని తెలిపారు. రైతుల నుంచి త్వరితగతిన ధాన్యాన్ని సేకరించాలని సూచించారు. ధాన్యం సేకరణలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని అన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

పెద్దేముల్, మే 9 : దివ్యాంగులు, వయోవృద్ధులు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఐసీడీఎస్ పెద్దేముల్ క్లస్టర్ సూపర్‌వైజర్ రాణి అన్నారు. గురువారం మండల పరిధిలోని పెద్దేముల్, గోపాల్‌పూర్ గ్రామాల్లో దివ్యాంగులు, వయోవృద్ధులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలని కోరారు. అనంతరం ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్థానిక అంగన్‌వాడీ టీచర్ లలిత, దివ్యాంగులు, వయోవృద్ధులు శేఖర్, వెంకట్ రెడ్డి, కమ్మరి కృష్ణ, ఎల్లప్ప, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

**కులకచర్ల:** ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కులకచర్ల ఏపీఎం శోభ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సమాఖ్య అధ్యక్షురాలు అలివేణి అధ్యక్షతన సమాఖ్య కార్యవర్గ సభ్యులకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యులు, సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండల సమావేశం వాయిదా

బొంరాస్‌పేట, మే 9 : గురువారం జరగాల్సిన బొంరాస్‌పేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడింది. ఉదయం 11 గంటలకు జరగాల్సిన సమావేశం మధ్యాహ్నం 12 గంటల వరకు కూడా ఎంపీపీ హేమీబాయి, చౌదర్‌పల్లి ఎంపీటీసీ నారాయణరెడ్డి మాత్రమే హాజరయ్యారు. దీంతో కోరం సరిపోక సమావేశాన్ని వాయిదా వేశారు. చాలామంది ఎంపీటీసీలు ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉండడంతో మండల సమావేశానికి రావడానికి ఆసక్తి చూపలేదు.

మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు అక్షయ తృతీయ శుభాకాంక్షలు
అక్షయ తృతీయ సందర్భంగా ప్రత్యేక ఆఫర్
కేవలం బంగారం ధర చెల్లించండి (24కె లైవ్)
916 హాల్‌మార్క్ బంగారు ఆభరణాలు పొందండి.
10-05-2024 కేవలం ఒక్క రోజు మాత్రమే
మజూరి లేదు, కేడియం చార్జీలు లేవు
నాగిళ్ళ జ్యువెల్లర్స్
మెయిన్ రోడ్, షాద్‌నగర్, సెల్: 98480 69540